

## ఆగ్రోస్ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన విజయసింహారెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 11, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మన్‌గా టి విజయసింహారెడ్డి బాధ్యతలు చేపట్టారు. హైదరాబాద్‌లోని ఆగ్రోస్ కార్యాయంలో ఆదివారం ఉదయం జరిగి ఒక కార్యక్రమంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పైళ్లపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆగ్రోస్ సంస్థ ద్వారా రైతుకు నిరంతరం చేవలు అందిస్తానన్నారు. ఈ అకాశం కల్పించిన సీఎం చంద్రశేఖర్‌రావుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నిరంజన్‌రెడ్డి, జగదీష్‌రెడ్డి హాజరయ్యారు.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు-2

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 11:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. ఆదివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 2 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,193 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 3313మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,81,72,518మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,019మంది కోలుకోగా (99.50శాతం) ఆదివారం 7 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 63కు చేరింది. ఆదివారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో1 కరోనా పాజిటీవ్ కేసు నమోదైంది.

## యూత్ కాంగ్రెస్ బలోపేతం దిశగా చర్యలు

### రాష్ట్ర కమిటీని ప్రకటించిన టిపిపైసి

**హైదరాబాద్, డిసెంబరు 11, ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ బలోపేతం దిశగా కాంగ్రెస్ చర్యలు ప్రారంభించింది. అందులో భాగంగానే ఇప్పటికే భారీ స్థాయిలో జంబో కమిటీని ఎఐసిసి శనివారం ప్రకటించింది. ఆదివారం యూత్ కాంగ్రెస్‌పై దృష్టి సారించి, ఆ దిశగా కమిటీని ప్రకటించింది. అందులో భాగంగానే జాతీయ నాయకత్వం కృష్ణా జిల్లవారు, జాతీయ అధ్యక్షులు బివి శ్రీనివాస్ ఆధ్వర్యంలో, తెలంగాణ ప్రదేశ్ యూత్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శివసేనారెడ్డి, జాతీయ సెక్రటరీలు ద్వివేది, అహ్మద్, రమేష్‌బాబులు కమిటీని ప్రకటించారు. వైఎస్ ప్రసిడెంట్‌లుగా ప్రభాకర్ ముదిరాజ్, రామర్తి గోపి, శివరాథోడ్, ప్రతాప్ రెడ్డి, జనరల్ సెక్రటరీలుగా హరీషన వర్ధన్, సాయికిరణ్‌రెడ్డి, కృష్ణం రాజు, గణేష్‌రెడ్డి, అరవింద్, మజీద్ ఖాన్, రామేష్‌రెడ్డి, సెక్రటరీ తరుణ్‌గౌడ్, సుధాకర్, సంతోష్, వెంకటేష్, గోపికృష్ణ, వల్లభ్‌రెడ్డి, మనోజ్ కుమార్ యాదవ్, తేజశ్విని, పూజిత, మోహన్, అశోక్, రాంసింగ్, చంద్రశేఖర్‌రెడ్డి, శేఖర్, నాగరాజు, మహేశ్వర్‌రెడ్డి, రామకృష్ణ, ఆవుల బాలరాజు, లక్ష్మిలను నియమించారు.



సమావేశంలో అభివాదం చేస్తున్న జాజుల, కేశన శంకర్‌రావు, క్రాంతికుమార్, కుల్కచర్ల శ్రీనివాస్ తదితరులు

### పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లోనే

## బిసి బిల్లుపై చర్చించాలి

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, డిసెంబరు 11, ప్రభాతవార్త** ప్రస్తుతం జరిగే పార్లమెంట్ సమావేశాల్లోనే బిసికులాల లెక్కింపు, బిసిరిజర్వేషన్లపెంపుపై ప్రత్యేంగా రెండురోజుల చర్చపెట్టాలని .బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు జాజలు శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఈమేరకు ఆదివారం నగరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలంగాణ, ఏపీ రాష్ట్రాలకు చెందిన బిసి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఈ సమావేశంలో జాజుల శ్రీనివాస్ గౌడ్‌తోపాటు ఆంధ్రప్రదేశ్ బిసి సంఘం అధ్యక్షులు కేశన శంకర్‌రావు మాట్లాడారు. ముందుగా జాజుల మాట్లాడుతూ దేశంలోని అన్ని వర్గాలవారికి జనాభా దామాషా ప్రకారం విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించి, బిసిలకు మాత్రం జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించకుండా అన్యాయం చేస్తున్నారన్నారు. రాజ్యాంగ విరుద్ధంగా 7శాతం ఉన్న అగ్రకులాల వారికి 10శాతం రిజర్వేషన్లు కల్పించి 60శాతం ఉన్న బిసిలకు 27శాతం రిజర్వేషన్లు కల్పించడమేంటని ప్రశ్నించారు. బిసి డిమాండ్ల సాధనకోసం సంక్రాంతి తర్వాత రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలను కలుపుతూ అమరావతి నుంచి హైదరాబాద్‌కు బిసిల బస్సుయాత్ర చేపట్టనున్నట్లు ప్రకటించారు.

ఏపీ అధ్యక్షులు కేశన శంకర్‌రావు మాట్లాడుతూ బిసి రిజర్వేషన్లు పెంచాలని ఏరాజకీయ పార్టీ పార్లమెంట్‌లో మాట్లాడటం లేదని ఆయన మండిపడ్డారు. బిసికులగణన చేపట్టాలని పార్లంమెంట్‌లో ప్రైవేట్ బిల్లు పెట్టాలని ప్రతిపక్ష పార్టీలను ఆయన కోరారు. బిసిలను రాజకీయంగా అనగతొక్కాలని చూస్తే పార్టీల భరతం పడతామని హెచ్చరించారు. ఈసమావేశంలో జాతీయ ప్రధాన కార్యదర్శి కుమ్మరి క్రాంతికుమార్ యాదవ్, వివిధ బిసి సంఘాల నాయకులు బైరి కృష్ణ, కనకాల శ్యాం కురుమ, కుల్కచర్ల శ్రీనివాస్, తాటికొండ విక్రంగౌడ్, బి.సదానందం, మణిమంజరి, లింగంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### వికారాబాద్ జిల్లాలో దారుణం

## 50 మంది కలిసి ఇద్దరిపై దాడి!

**కోట్‌పల్లి, డిసెంబరు 11, ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లాలోని 50 మంది వ్యక్తులు కలిసి ఇద్దరిపై దాడిచేసిన ఘటన బంట్వారం మండల పరిధిలోని బొప్పునారంలో శనివారం అర్ధరాత్రి జరిగింది. స్థానికులు తెలిపిన ప్రకారం.. పెద్దేముల్ మండలం తట్టెపల్లికి చెందిన రహీమ్ టిప్పర్ లారీని బొప్పునారం గ్రామానికి చెందిన బ్యాగరి యెషఫ్, సాయిలు, భాస్కర్ తమ పొలంలో మట్టిపని నిమిత్తం కిరాయికి రప్పించారు.

గ్రామం నుండి వారి పొలానికి వెళ్లే మార్గంలో మర్పల్లి కిష్టారెడ్డికి చెందిన వ్యవసాయ బావి వద్ద చెరకుపంట తూకం వేసే కాంటా ఉంది. అయితే ఈ కాంటా పైనుండి టిప్పర్ లారీ వెళ్లడంతో అది ధ్వంసం అయింది. ఈ విషయమై ప్రభాకర్‌రెడ్డి టిప్పర్ ఓనర్ రహీమ్‌తో ఫోన్‌లో మాట్లాడి కాంటా బాగుచేసి టిప్పర్ లారీని తీసుకుపొమ్మని చెప్పాడు. ఇంతలోనే బ్యాగరి యెషెఫ్, సాయిలు, భాస్కర్‌లు తమతోపాటు మరో 50 మందిని వెంటపెట్టుకొని కర్రలు, చాకులు, రాళ్లతో ప్రభాకర్‌రెడ్డిని దారిమధ్యలోనే అడ్డగించి అతడిపై విచక్షణారహితంగా దాడి చేశారు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బ్యాగరి భాస్కర్ బొప్పునారంలో శనివారం అర్ధరాత్రి తన అన్న ఇంటికి ఎర్రమట్టిని లారీలో తీసుకువస్తుండగా మర్పల్లి వెంకట్‌రెడ్డి కాంటా విరిగింది. ఆ విషయమై అదే గ్రామానికి చెందిన మర్పల్లి వెంకట్‌రెడ్డికి, సాయప్ప, రామచంద్రయ్యకు లారీ డ్రైవర్ భరత్‌హాలీకి గొడవ జరిగింది. ఈ విషయంలో హెల్మెట్, కత్తితో దాడి చేశారని ఇరువర్గాలు ఫిర్యాదు చేయడంతో వారిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆనంద్‌కుమార్ తెలిపారు.

# తప్పు చేయనప్పుడు భయమెందుకు?



- సిబిఐ దర్యాప్తుపై బిఆర్ఎస్ పార్టీ నేతలు ఎందుకు ఆందోళన చెందుతున్నారు?
- బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ

**హైదరాబాద్, డిసెంబరు 11, ప్రభాతవార్త:** సిబిఐ దర్యాప్తుపై బిఆర్ఎస్ నేతలు ఎందుకు ఆందోళన చెందుతున్నారో అర్థం కావడం లేదని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డి కె అరుణ మండిపడ్డారు. ఈమేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. తప్పు చేయనప్పుడు భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. మరి బిఆర్ఎస్ నేతలు ఎందుకు బయపడుతున్నారని ప్రశ్నించారు. పచ్చ కామెర్ల వారికి లోకమంతా పచ్చగా కనిపిస్తుందని, బిఆర్ఎస్ నేతలు రాష్ట్రంలో పోలీసులు, అధికార వ్యవస్థను వాడుకుంటున్నారన్నారు. ఎమ్మెల్యేలుగా కనీస గుర్తింపు లేని వాళ్లు, కెసిఆర్ మెప్పుకోసం ఏదోదో మాట్లాడుతు న్నారన్నారు. చట్టం తన పని తాను చేస్తుందని, చట్టాన్ని పని చేయనివ్వాలన్నారు. కెసిఆర్ పేరు చెప్పుకుని గెలిచిన, ముఖ్యమంత్రి మెప్పుకోసం రాజకీయ కక్షతో బిజెపిపై విమర్శలు చేస్తున్నారు. తప్పు చేసే వారు భయపడాలి, కానీ చేయకుంటే భయమెందున్నారు. కవితను విచారణ చేస్తే వీరు ఎందుకు ఆందోళన చేస్తున్నారన్నారు. రాజకీయ కక్షల గురించి మాట్లాడే అర్హత బిఆర్ఎస్ నేతలకు లేదన్నారు. కవిత తప్పు చేయకుంటే ఆమె, తండ్రి, అన్న, కుటుంబీకులు భయపడాల్సిన అవసరం లేదని, ఇక టిఆర్ఎస్ నేతలు ఆమెను వెనకేసుకు రావాల్సిన అవసరం లేదన్నారు. ఎక్కడ తమకు సీట్లు కట్ అవుతాయోనని, ఎమ్మెల్యేలు కవితకు మద్దతు తెలుపుతున్నారన్నారు.

ప్రజల గురించి ఈ ఎమ్మెల్యేలకు సోయి లేదు, అభివృద్ధి గురించి ఆలోచించరు, వారికి ఇచ్చిన హామీల గురించి మట్లాడే శక్తి లేదన్నారు. కానీ కెసిఆర్ తానా అంటే ఎప్పుడు తందానా అనాలా అని ఎదురు చూస్తున్నారన్నారు. సిబిఐ కవితను విచారణ చేస్తుందని తెలిసినప్పుడు, ఎలాంటి తప్పు లేకుంటే ఎందుకు భయపడుతున్నారన్నారు. రాజకీయ కక్ష అనేది మీకున్న ఆలోచన, అందుకే అందరూ అలాగే ఉంటున్నారని అనుకుం టున్నారన్నారు. ఈడి, సిబిఐ, మీది అని అంటున్నారు. ఇక్కడున్న పోలీసులు మీ జేబులో ఉన్నారు. అందుకే వారు కూడా మీరు అలా కనిపిస్తున్నారు. మీరు పాలించినట్లే ఇతరులు కూడా పాలిస్తారని భావిస్తున్నారు. లేనిపోని కేసుల్లో ఇరికించడం, బెదిరించడం, బిఆర్ఎస్‌కు ఉన్న అర్హత, చట్టం తన పని తాను చేసుకుపోతుంది. వారి పని వారిని చేసుకోనివ్వాలన్నారు. తెలంగాణ ప్రజల మెప్పుకోసం, వారికిచ్చిన, హామీలను నెరవేర్చడం కోసం పనిచేయండి, అంతేకానీ మీ నాయకుడి మెప్పుకోసం మాట్లాడవద్దన్నారు. ఆరోపణలే అని తేలితే అలాగే మిగిలి పోతుందని, వాస్తవాలుంటే బయటకొస్తాయన్నారు.

## కోల్ టూరిజం పేరుతో ఆర్టీసి ప్రత్యేక ప్యాకేజీ

**హైదరాబాద్, డిసెంబరు 11, ప్రభాతవార్త:** గనుల నుండి బొగ్గును ఎలా తీస్తారనేది సామాన్యులు సైతం తెలుసుకునేందుకు వీలుగా ఆర్టీసీ సంస్థ కోల్ టూరిజం పేరుతో ప్రత్యేక ప్యాకేజీని తీసుకువస్తోంది. సింగరేణి సహకారంతో ఆర్టీసీ దేశంలోనే తొలిసారిగా గని టూరిజం ప్యాకేజీని అమలు చేయాలని నిర్ణయించింది. హైదరాబాద్ నుండి ప్రతీ రోజూ ఒక ప్రత్యేక వాహనం ద్వారా పర్యాటకులను కోల్ బెల్ట్ ప్రాంతానికి తీసుకు రానున్నారు. ఇందుకుగాను గోదావరి ఖని ఆర్జీ-2 డివిజన్‌లో ఇటీవల మూసివేసిన జీడీకే-7 ఎల్ఈపీ గనిని దీని కోసం ముస్తాబవుతోంది. ఈ టూర్ ప్యాకేజీ కింద మ్యాన్ రైడింగ్ ద్వారా పర్యాటకులను బొగ్గు గని లోపలికి దింపి బొగ్గు వెలికితీసే విధానం, తీసిన బొగ్గును భూమి పైకి తీసుకురావడం, గని భూగర్భంలో కార్మికులకు కల్పిస్తున్న సౌకర్యాలు, బొగ్గు ఉత్పత్తి కోసం వినియోగించే యంత్రాలు, వాటి పనితీరు వంటి వాటిని పర్యాటకులకు తెలియచేస్తారు. మధ్యాహ్నం భోజనానంతరం 3 నుండి 3.30 గంటల వరకూ ఏదైనా ఒక ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులో బొగ్గు, మట్టి వెలికితీత కోసం చేపట్టే బ్లాస్టింగ్‌ను వ్యూపాయింట్ నుంచి ప్రత్యక్షంగా చూపించనున్నారు.

## సింగరేణి కార్మికులకు 40.2 శాతం డిఎ పెంపు

**హైదరాబాద్, డిసెంబరు 11, ప్రభాతవార్త:** సింగరేణి కార్మికులకు 40.2 శాతం మేర డిఎను (డీయర్‌నెస్ అలవెన్స్) పెంచుతూ కోల్ ఇండియా నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు దీనికి సంబంధించి కోల్ ఇండియా ఉత్తర్వులు విడుదల చేసింది. సింగరేణి కార్మికులకు ప్రతీ మూడు నెలలకు గాను ఒకసారి చెల్లించే డిఎను పెంచుతున్నట్లు ఆ ఉత్తర్వుల్లో కోల్ ఇండియా వెల్లడించింది. 10వ వేతన సవరణ సంఘం సిఫార్సుల మేరకు 40.2 శాతం డిఎను పెంచినట్లు తెలిపింది. ఈ పెంపుదల నిర్ణయం ఈ నెల 1వ తేదీ నుండి 2023 ఫిబ్రవరి నెల 28వ తేదీ వరకూ వర్తించనున్నట్లు పేర్కొంది.

# జిల్లాల్లో స్పెషాలిటీ వైద్యం అందిస్తున్నాం

- అనవసరంగా కేసులను రాష్ట్ర వైద్యకేంద్రానికి రిఫర్ చేయవద్దు
- అన్ని వేళల్లో తగిన స్థాయిలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలి
- టీచింగ్ ఆసుపత్రుల పనితీరుపై నెలవారీ సమీక్షలో మంత్రి హరీశ్‌రావు



**హైదరాబాద్, డిసెంబరు 11, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని అన్ని టీచింగ్ ఆసుపత్రుల్లోనూ అన్ని రకాల స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి టి హరీష్ రావు వైద్యాధికారులను ఆదేశించారు. డీఎంఈ పరిధిలోని టీచింగ్ హాస్పిటల్స్ పనితీరుపై నెలవారీ సమీక్షను మంత్రి హరీష్ రావు ఆదివారం నిర్వహించారు. సమీక్షలో వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వీ, డీఎంఈ రమేష్‌రెడ్డి, టీఎస్ఎంఐడీసీ ఎండీ చంద్రశేఖర్‌రెడ్డి, టీవీవీపీ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు సమీపంలోనే స్పెషాలిటీ వైద్యాన్ని చేరువ చేయాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. టీచింగ్ ఆసుపత్రుల్లో అన్ని రకాల సదుపాయాలు, వైద్య పరికరాలు సమకూర్చామన్నారు. అనవసరంగా పేషంట్లను ఇతర ఆసుపత్రులకు రిఫర్ చేయవద్దన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ హాస్పిటల్స్‌లో 56 టిఫా స్కానింగ్ మిషన్లు ఏర్పాటు చేశామన్నారు. టిఫాతోపాటు అన్ని రకాల పరీక్షలను గర్భిణీలకు ఆసుపత్రుల్లో అందుబాటులో ఉండేలా చూడాలని మంత్రి ఆదేశించారు. అన్ని ఆసుపత్రులకు ఎయిర్ శాంపిల్స్ పంపించామని.. వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎయిర్ చెకింగ్‌తోపాటు సెరిలైజేషన్ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించవద్దన్నారు. డిశ్చార్జ్ సమయంలో వైద్యులు రాసిన మందులు అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇచ్చే పంపాలన్నారు. రోగులు డబ్బులు పెట్టి బయట కొనుక్కునే పరిస్థితి ఉండకూడదన్నారు. ప్రతి హాస్పిటల్‌లోనూ 3 నెలల బఫర్ స్టాక్ మెయింటెన్ చేయాలని మంత్రి వైద్యాధికారులను ఆదేశించారు. అన్ని వేళల్లోనూ అవసరమైన వైద్యులు, నర్సింగ్ స్టాఫ్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అత్యవసర సేవల విభాగంలో కూడా వైద్య సిబ్బంది తగిన రీతిలో ఉండాలని.. ఎస్ఆర్‌ల సేవలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి హరీష్ రావు వైద్యాధికారులను ఆదేశించారు. టీచింగ్ హాస్పిటల్స్‌కి 800 మంది సీనియర్ రెసిడెంట్స్‌ను పంపించామని.. ప్రతి ఆసుపత్రికి 25 నుంచి 30 మంది ఎస్ఆర్‌లను కేటాయించడం జరిగిందన్నారు. వారి సేవలు ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవాలని మంత్రి సూచించారు. ప్రతి ఆసుపత్రిలో నిబంధనల మేరకు రాత్రివేళ పోస్ట్‌మార్టం చేయాలని.. హర్ సే వెహికిల్ అందుబాటులో ఉంచి.. ఉచితంగా గమ్యం చేర్చాలన్నారు. అవసరం లేని సీ- సెక్షన్ ఆపరేషన్లు జరగకుండా చూడాలని.. వైద్యుల సూచన మేరకే సీ-సెక్షన్ జరగాలని మంత్రి హరీష్ రావు ఆదేశించారు.

## ప్రపంచంలోనే అధునాతన మార్కెట్‌గా కోహెడ

- వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి



**హైదరాబాద్, డిసెంబరు 11, ప్రభాతవార్త:** ప్రపంచంలోనే అధునాతన మార్కెట్‌గా కోహెడ ఉండబోతోందని వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి అన్నారు. మార్కెట్ స్థలాన్ని ఆదివారం పరిశీలించిన తదుపరి మాట్లాడుతూ దీని నిర్మాణానికి తుది ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ ఎగుమతులకు ఇది కీలకంగా ఉంటుందన్నారు. దీనికి తగినట్లుగా వసతులను ఏర్పాట్లు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. 199 ఎకరాల్లో నిర్మిస్తున్న ఈ మార్కెట్‌లో గోదాములు, లాజిస్టిక్ పార్క్, ప్రాసెసింగ్ ప్లాంట్, రీ సైక్లింగ్, కోల్డ్ స్టోరేజీ తదితర వాటిని ఏర్పాటు చేస్తామని చెప్పారు. మామిడి ఎగుమతుల కోసం వేపర్ హీట్ ట్రీట్మెంట్ సైతం నిర్మాణం జరుగుతుందని చెప్పారు.

## తెలుగు రాష్ట్రాల ప్రభుత్వోద్యోగుల అంతర్రాష్ట్ర బదలీల సమస్యను పరిష్కరించాలి

### సిఎం కెసిఆర్‌కు సిపిఐ నారాయణ లేఖ

**హైదరాబాద్, డిసెంబరు 11, ప్రభాతవార్త:** రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగుల బదలీల సమస్యలను పరిష్కరించాలని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ తెలంగాణ ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుకు ఆదివారం లేఖ రాశారు.

ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగుల బదలీలకు సమ్మతించవలసిందిగా ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్ శర్మ సెప్టెంబర్ 23న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్‌కు రాసిన ఉత్తరంపై తగు నిర్ణయం తీసుకోవాలని సీఎంకి రాసిన లేఖలో కోరారు. తెలంగాణలో ఏపీకి చెందిన 1369 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని తెలిపారు.

**ఎమ్మెల్సీ కవిత సిబిఐ విచారణను లైవ్ పెట్టాలి**

ఎమ్మెల్సీ కవితపై జరుగుతున్న సీబీఐ విచారణను లైవ్ పెట్టాలని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ దర్యాప్తు సంస్థలకు విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం ఈడీ, సీబీఐ లాంటి దర్యాప్తు సంస్థల ద్వారా రాజకీయ ప్రత్యర్థులపై కక్ష సాధింపు చర్యలు చేయటాన్ని నారాయణ ఖండించారు. న్యాయస్థానాలు సైతం సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు న్యాయస్తానాల చర్చలు ప్రత్యక్ష ప్రసారం చేయగా లేనిది.. సీబీఐ విచారణ ప్రత్యక్ష ప్రసారం చేయటంలో ఇబ్బందేంటని ప్రశ్నించారు.

## అంగట్లో సరకులా ప్రభుత్వ అసైన్డ్ భూముల విక్రయం

- ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పేదల భూములు
- హత్నూరలో అటకెక్కిన భూపంపిణీ

**హత్నూర, డిసెంబరు 11, ప్రభాతవార్త:** ప్రభుత్వ భూముల విక్రయం అంగట్లో సరకులా మారింది. ప్రభుత్వ అసైన్డ్ భూముల అమ్మకాలు, కొనుగోళ్లు జరుగుతున్న విషయం బహిరంగ రహస్యం అయినా దీనిపై శ్రద్ధచూపే అధికారులు కరవయ్యారు. హత్నూర మండ లంలోని వివిధ గ్రామాల్లో అసైన్డ్‌భూములను కొనడం, అమ్మడం సాధారణ విషయంగా మారింది. అసైన్డ్ భూముల విక్రయం చట్టవిరుద్ధం అయినప్పటికీ అవేవి ఇక్కడ వర్తించవు అన్నట్లుగా మారింది పరిస్థితి. అసైన్డ్ భూముల ధరలు గతంలో వేలల్లో ఉండగా, ఇటీవల లక్షల్లోకి మారింది. భూములను ఎక్కవ శాతం స్థానికేతరులు కొనుగోలు చేస్తున్నారు.



పట్టా భూమిలోకి దారి కోసం అసైన్డ్ భూమిలో ఏర్పాటు చేసిన రోడ్డు, గేటు

హత్నూర మండలంలో అసైన్డ్ భూములు ధరల ఎకరానికి ఐదు లక్షలు ఉండగా, ఇప్పుడు ఆ ధరలు పది నుండి ఇరవై లక్షలకు పెరిగాయి. కొనుగోలు చేసిన ప్రభుత్వ భూముల్లో చుట్టూ ఫెన్సింగ్ వేయడం, మరికొందరు బోరుబావులు వేసి పంటలు సాగుచేస్తున్నారు. దీనితో పేదలకు ఇచ్చిన ప్రభుత్వ భూముల పంపిణీ లక్ష్యం పక్కదారి పట్టింది. ప్రభుత్వ భూములు క్రయవిక్రయాలు జరిగి పరాధీనం అవతున్నా సంబంధిత అధికారులు శ్రద్ధ చూపకపోవడంతో ప్రభుత్వ లక్ష్యం నేరవేరకపోవడంతోపాటు, ప్రభుత్వ నిధుల కూడ దుర్వి నియోగం అవుతున్నాయి. మరికొందరు పట్టా భూముల్లో దారులు ఏర్పాటు చేయడానికి కొనుగోలు చేస్తున్నారు. మరికొందరు పట్టా భూమిని ఆనుకొని ఉన్న, ప్రభుత్వ భూములను కొనుగోలు చేస్తున్నారు. అసైన్డ్ భూములను కొందరు వ్యవసాయ అవసరాలతోపాటు, వాణిజ్య అవసరాలకు ఉపయో గించుకొం టున్నారు. హత్నూర మండలంలో 33 రెవెన్యూ గ్రామాలు ఉండగా, సుమారు 55వేల ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. ఇందులో మండల కేంద్రమైన హత్నూరలో సుమారు ఐదువేల ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. హత్నూర గ్రామంలో సుమారు వెయ్యి ఎకరాలు ప్రభుత్వభూమి ఉంది. ఇందులో ఎక్కువశాతం భూమిని ప్రభుత్వం పేదలకు అసైన్డ్ చేసింది.

లబ్ధిదారులు భూములను అమ్ముకోవడంతో, భూముల ఇతరుల కబ్జాల్లో ఉండగా, ప్రభుత్వం నుండి మంజూరవుతున్న రైతుబందు పథకం నిధులు మాత్రం లబ్ధిదారుల ఖాతాల్లో పడుతున్నాయి. లబ్ధిదారుల చేతుల్లో ప్రభుత్వం ఇచ్చిన భూములు లేకపోయినప్పటికీ వాటికి సంబంధించిన రైతుబందు సహాయం నిధులు మాత్రం వస్తు న్నాయి. సంబంధిత అధికారులు భూములు పరాధీనం అవుతున్నా పట్టించుకోవడంలేదు. వాటి డబ్బులు దుర్వినియోగం అవుతున్నా వారు పట్టనట్టు వ్యవహరిస్తుండటంలో ప్రభుత్వ అసలు లక్ష్యం పక్కదారి పట్టడానికి దోహదం చేసినవారుగా మిగిలిపోతున్నారు.

ప్రభుత్వ భూమిని కొందరు వ్యవసాయ అవసరాలకు కొనుగోలు చేస్తుండగా,

## ముదిరాజ్‌లను బిసి-ఎలో చేర్చాలి

### 17 శాతం ఉన్న ముదిరాజ్‌లకు ప్రత్యేక రిజర్వేషన్ కేటాయించాలి

### మంత్రి హరీశ్‌రావుకు ఎంఇపిఎ విజ్ఞప్తి

**హైదరాబాద్, డిసెంబరు 11, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోన ముదిరాజ్‌లను బీసీ-డీ నుంచి బీసీ-ఏలోకి మార్చాలని ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్(ఎంఈపీఏ) డిమాండ్ చేసింది. ఈ మేరకు ఎంఈపీఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్‌ల నేతృత్వంలో అసోసియేషన్ ప్రతినిధులు ఆదివారం ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి టి హరీష్‌కు విజ్ఞప్తి చేశారు. మంత్రిని కలిసిన వారిలో అసోసియేషన్ ఫౌండర్ సభ్యులు అల్లం వేణుమాధవ్, గుండ్ర చంద్రశేఖర్, పెండెం మధుసూదన్, ఏ రమణ, ఉడుత మహేందర్, నీరటి రాజు తదితరులు ఉన్నారు. ముదిరాజ్‌లను బీసీ-డీ నుంచి బీసీ-ఏలోకి మార్చేలా చూడాలని మంత్రికి అసోసియేషన్ నేతలు విజ్ఞప్తి చేశారు. జనాభాలో 17 శాతం ఉన్న ముదిరాజ్‌లకు ప్రత్యేక రిజర్వేషన్‌ను కేటాయించాలని కోరారు. చెరువులపై ఆధారపడి చేపల వృత్తి జీవనాధారంగా కలిగిన పేద ముదిరాజ్‌లకు పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. తమ సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించారని శ్రీనివాస్ ముదిరాజ్ తెలిపారు. ముదిరాజ్‌ల సమస్యలపై అవగాహన ఉందని.. రిజర్వేషన్ల సమస్యపై పూర్తిస్థాయి అధ్యయనం చేసి సాధ్యమైనంత వరకు న్యాయమైన డిమాండ్ పరిష్కారానికి మీరు.. మేము అందరం కలిసి పనిచేద్దామని .. తప్పకుండా ప్రభుత్వం సహకరిస్తుందని మంత్రి చెప్పారని శ్రీనివాస్ తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న గజ్జెల కాంతం, వెంకటేష్‌గౌడ్ తదితరులు

## ఎమ్మెల్సీ కవితను కావాలనే ఇబ్బందిపెట్టే యత్నం

- బిజెపి పాలిత రాష్ట్రాల్లో సిబిఐ, ఇడి దాడులు ఎందుకు జరగడం లేదు?
- ప్రజాసంఘాల జెఎసి ఛైర్మన్ గజ్జెల కాంతం

**హైదరాబాద్, డిసెంబరు 11, ప్రభాతవార్త:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నియంతపాలన కొనసాగిస్తుందని ఎమ్మెల్సీ కవితను కావాలనే సిబిఐ విచారణ పేరుతో వేధింపులకు గురిచేస్తున్నారని ప్రజాసంఘాల జేఏసీ ఛైర్మన్ గజ్జెల కాంతం విమర్శించారు. ఈమేరకు ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిసిసంఘాల జేఏసీ ఛైర్మన్ ఓరుగంటి వెంకటేష్‌గౌడ్‌తో కలిసి మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబిఐ, ఐటీ, ఇడి తదితర కేంద్ర దర్యాప్తు సంస్థలు బిజెపికి ఏజెంట్‌గా పని చేస్తున్నాయని రాజ్యాంగ పరిధిలో కాకుండా మోదీ, అమిత్‌షా ఏది చెప్తే అదే చేస్తున్నారని విమర్శించారు.

బిజెపి పాలితన రాష్ట్రాల్లో ఇవే దాడులు ఎందుకు జరగడం లేదని ప్రశ్నించారు. దేశంలోని ప్రాంతీయ, ప్రతిపక్ష పార్టీల పాలన్న ఉన్న రాష్ట్రాల్లోనే దాడులు జరుగుతున్నాయని మండిపడ్డారు. మోదీ అమిత్‌షాలు బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చాక రాష్ట్రాలపై విషం కక్కుతున్నారని విమర్శించారు. బిజెపి ఎన్ని కుట్రలు చేసినా తెలంగాణ ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజల మద్దతు తప్పక ఉంటుందన్నారు.

